నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 05, ఏప్రిల్ 2024 పేజీలు: 04



# ప్రతీ ఒక్కరు రెండు ఓట్లేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

## మార్నింగ్ వాక్‌లో ఓట్లు అభ్యర్థించిన కంటోన్మెంట్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీ గణేష్, పట్నం సునీత

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో తెలంగాణ ప్రజానీకానికి ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటి పథకాలను అమలు చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ గణేష్ అన్నారు. కంటోన్మెంట్ నియోజక వర్గం 1వ, 6వ వార్డులోని పలు పార్కులలో మార్నింగ్ వాక్‌లో శ్రీ గణేష్ హాజరై మార్నింగ్ వాకర్స్‌తో ముచ్చటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ... ఉచిత బస్సు ప్రయాణం, గృహలక్ష్మి, రెండు మిగతా 2లో..



# ఎమ్మెల్యే అయినా.. వృత్తి ధర్మాన్ని వదలను

- ఆపద వస్తే ఆదుకునే దేవుడివయ్యా నీవు
- 10 కేజీల కతి గడ్డ తీసిన డాక్టర్ ఎమ్మెల్యే వంశీకృష్ణ..

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ ఏప్రిల్ 4:** ఎమ్మెల్యేగా ఉంటూ తన వృత్తి ధర్మానికి సేవలు చేస్తూ, నియోజక వర్గంలో ప్రజలకు ఆపదలో ఉన్న వారిని అక్కున చేర్చుకుని నేనున్నానంటూ వైద్య సేవలు అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముందుకు వెళ్తున్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ప్రత్యర్థి అభ్యర్థికి గుండెలు అదిరేలా వంశీకృష్ణ అఖండ మెజార్టీ తో ప్రజలు గెలిపించడం జరిగింది. అందుకు ప్రజల రుణం తీర్చుకునేందుకు అటు ఎమ్మెల్యేగా మరోపక్క డాక్టర్గా నియోజకవ ర్గ ప్రజలకు సేవలందిస్తూ అందరి మన్న నాలు పొందుతున్నారు. నాగర్ కర్నూలు జిల్లా బల్మూరు మండలం కొండనాగుల గ్రామానికి చెందిన అనిత అనే మహిళ మిగతా 2లో..



# న్యాయవాదుల సమస్యలు పరిష్కరిస్తాం

- ఎమ్మెల్యే మేఘారెడ్డి
- బార్ అసోసియేషన్ అధ్యక్షులు మోహన్ యాదవ్‌కు ఘన సన్మానం

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో నూతనంగా ఎన్నుకోబడిన బార్ అసోసియేషన్ కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే మెగా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మిగతా 2లో..





# ప్రతి ఒక్కరు రెండు ఓట్లు వేసి హస్తం అభ్యర్థులను గెలిపించాలి

(మొదటి పేజీ తరువాయి..)

వందల యూనిట్స్ వరకు ఉచిత కరెంటు, ఐదువందల రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇలాంటివి పేద ప్రజల కోసం అమలు అవుతున్నాయని అన్నారు. ప్రతి పేదవారికి ఆరు ప్రభుత్వ పథకాలు అందేలా తాను కృషి చేస్తానని తెలిపారు. త్వరలో అరుహులైన వారికి ఇందిరమ్మ ఇళ్లను కూడా అందజేస్తామని హామీచ్చారు. పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... వంద రోజుల్లో పేద ప్రజల కోసం పథకాలు అమలు చేస్తున్నప్పటికీ బి.ఆర్.ఎస్, బీజేపీ పార్టీల నేతలు ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. మే 13న జరిగే లోక్ సభ ఎన్నికతో పాటు కంటోన్మెంట్ ఉప ఎన్నిక సందర్భంగా ప్రతి ఒక్కరు రెండు ఓట్లు వేయాలని, ఆ రెండు ఓట్లు కూడా చేతి గుర్తుపై వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బద్దం బలవంత్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, శామ్యూల్, సదానంద్, సంజీవ, శరత్, నాగిరెడ్డి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అయినా వృత్తి ధర్మాన్ని వదలను..

(మొదటి పేజీ తరువాయి..)

కడుపులో 10 కేజీల కంతి మోస్తూ అనేక ఇబ్బందులు పడుతున్న విషయం నేరుగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దృష్టికి వెళ్లడం జరిగింది. అందుకు తక్షణమే స్పందించి నేనున్నానంటూ గురువారం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు చేసి 12 కేజీల కంతి గడ్డను తీయడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రి పై ప్రజలకు నమ్మకం కలిగే విధంగా స్వయంగా ఎమ్మెల్యే గా కొనసాగుతూ అప్పుడప్పుడు ప్రభుత్వ దావఖానలో ఇబ్బందులు పడుతున్న వారికి ప్రథమ శిక్షణతో పాటు మెరుగైన ఆపరేషన్లు చేస్తుండడంతో నియోజకవర్గ ప్రజలు శభాష్ అంటూ హర్షధ్వనాలు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కార్పొరేట్ హాస్పిటల్ స్థాయిలో అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్న ఎమ్మెల్యేలు పలువురు ప్రశంసిస్తున్నారు. రాష్ట్రంలో ఎంతోమంది ఎమ్మెల్యేలు గా కొనసాగుతూ డాక్టర్లు ఉన్న మన ప్రాంత ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ నిరంతరం ప్రజా సేవలో అంకితమై ఆపదలో ఉన్న వారిని అక్కున చేర్చుకొని భరోసా కల్పిస్తున్నారు. ఇలాంటి ఎమ్మెల్యే, డాక్టర్ మా ప్రాంత వాసి కావడం మేమెంతో అదృష్టవంతులమని నియోజకవర్గ ప్రజలు అనుకుంటున్నారు. నా జీవితం ఎప్పుడు ప్రజాసేవకే అంకితం అని డాక్టర్ ఎమ్మెల్యే వంశీకృష్ణ తెలిపారు.

# న్యాయవాదుల సమస్యలు పరిష్కరిస్తాం

(మొదటి పేజీ తరువాయి..)

మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లా ఏర్పాటు అయిన తర్వాత కోర్టుల సంఖ్య పెరగడంతో గత ప్రభుత్వ హయాంలో కలెక్టరేట్ సమీపంలో 20 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని తెలిపారు. కేటాయించిన భూమి అన్యాక్రాంతం కాకుండా వెంటనే చుట్టూ ఫెన్సింగ్ చేయిస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మోహన్ యాదవ్ మాట్లాడుతూ జూనియర్ న్యాయవాదులకు ఇండ్ల స్థలాలతో పాటు హెల్త్ కార్డులు స్టైఫండ్, క్రీడా సామాగ్రి, మహిళా న్యాయవాదులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఆ తర్వాత నూతన కార్యవర్గానికి పలువురు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎమ్ ఆర్. సునీత, జూనియర్ సివిల్ జడ్జి రజిని, న్యాయమూర్తి రవికుమార్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బాల నాగయ్య, ఉపాధ్యక్షులు కృష్ణయ్య, కోశాధికారి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సదరం పత్రాలకు స్లాట్ బుకింగ్ చేసుకోవాలి

**మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 04:**

సదరం ధ్రువీకరణ పత్రాలకు అర్హులైన వారు ఈ రోజు 5వ తేదీ ఉదయం 11 గంటల నుండి స్లాట్ బుక్ చేసుకోవాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. స్లాట్ బుక్ చేసుకున్న దివ్యాంగులకు వైకల్య పరీక్షలను ఏప్రిల్ 10,24 తేదీలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల10వ తేదీన రెన్యువల్స్ కు, అదేవిధంగా కొత్తగా సదరం సర్టిఫికెట్ పొందడానికి 24వ తేదీన స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. సదరం క్యాంపులో రెన్యువల్ కోసం 150, కొత్తగా సదరం సర్టిఫికెట్ పొందుటకు 150 మొత్తంగా 300 స్లాట్లు అందుబాటులో ఉంటాయన్నారు. కొత్తగా సదరం సర్టిఫికెట్ పొందవలసినవారు ముందుగా సమీపంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లచే వైకల్య నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలన్నారు.

# రైతులను నిలువునా ముంచిన ఐకేపీ కొనుగోలు కేంద్రాలు

- అమ్మో మాకొద్దు ఈ ఐకేపీ కొనుగోలు కేంద్రాలని క్లస్టర్ సీసీని నిలదీత
- మోస పోతున్నామని గ్రామాల్లో రైతుల ఆందోళన



**పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్04:**

మండలంలో యాసంగి పంటల వరి ధాన్యం కొనుగోలు చేసే ఐకేపీ సెంటర్లు అక్కడక్కడ బుదవారం నాడు ప్రారంభమయ్యాయి. కానీ మండలంలోని బొమ్మకల్ గ్రామంలో మాత్రం రైతులంతా ఏకమయ్యి మాకొద్దు ఈ ఐకేపీ ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేసే సెంటర్ అని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మీ ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు సెంటర్ల ద్వారా చాలా మోసపోతున్నాం. ఈ సెంట ర్లు మాకు అవసరం లేదు మేమందరము పిఎసిఎస్ సొసైటీ కి సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కావాలని సొసైటీ ద్వారా మేము పండించిన ధాన్యాన్ని అమ్ముకుంటామని అందులో అయితే ఎటువంటి మోసం ఉండదని రైతులు అక్కడ ఐకెపి ద్వారా మాకొద్దు అని రైతులంతా కలిసి ఒక్కటిగా మాట్లాడారు.గత సంవత్సరాలుగా మీరు నిర్వహిస్తున్న ఐకెపి ద్వారా గ్రామ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు సెంటర్ల నుండి కొన్ని వందల కిలోల ధాన్యాన్ని మేము మోసపోతున్నామని అలాగే ట్రాక్టర్ల ద్వారా రవాణా చేసిన పైసలను ఇంతవరకు మీ ఐకెపి సిబ్బంది నుండి ఎటువంటి రవాణా చార్జీలు మాకు రావట్లేదని మీరు నిర్వహించే ఐకెపి సెంటర్లలో నియమనిబంధనలు సరైన పద్ధతులు రైతులకు సహాయం చేసే పద్ధతులు గాని లేకుండా కేవలం మీ అవసరాల కోసం తూకం వేసిన వడ్లలో కటింగ్ చేస్తూ రైతుల నుండుగా ముంచుతున్నారని దానివల్ల రైతులు ఆరుగాలం కష్టపడి ఎన్నో ఇబ్బందులకు గురి అయ్యి వారిని పండిస్తే ఆవరి ఈ ఐకెపి సెంటర్ల ద్వారా వారి చేతిలో బడి క్వింటాకు కొన్ని కిలోల చొప్పున దాదాపుగా 20 కిలోలు తీసివేసి లెక్కల్లో రాకుండా వరి ధాన్యం తీసుకుంటున్నారని ఐకెపి ద్వారా బొమ్మకలలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు సెంటర్ మమ్మల్ని మోసం చేస్తూ మేము దూకం వేసిన వడ్లలో కిలోలు కిలోలు కట్ చేస్తూ అంతేకాకుండా దాడ్వాయి వడ్లు దూకేసే క్రమంలో కొంత భాగం వడ్లను తీసుకోవడం లాంటి మోసాల ద్వారా మేమెంతో మోసపోతున్నామని రైతు కష్టాన్ని ఐకెపి సిబ్బంది కానీ మిల్లర్లు కానీ దాడువాయి లాంటి వీరంతా రైతు కష్టాన్ని సొమ్ము చేసుకుంటున్నారని బుధవారం రోజున బొమ్మకల్లు గ్రామంలో ఐకెపి ద్వారా వరి ధాన్యం కొనుగోలు సెంటరు ప్రారంభం చేస్తున్న క్రమంలో ఆ క్లస్టర్ సీసీని నిలదీసి మాకొద్దు మీ ఐకేపీ ద్వారా సెంటర్లు మేము వేరే సొసైటీ ద్వారా వడ్లను అమ్ముకుంటామని రైతులు ఒక్కటిగా నిలదీశారు. సరైన పద్ధతిలో ఎటువంటి కటింగ్ లేకుండా నిర్వహించే ఉద్దేశం కనుక మీ ఐకేపి సిబ్బందికి ఉంటేనే ఇక్కడ బొమ్మకల్లులో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిర్వహించాలని రైతులందరూ తన ఆవేదన వ్యక్తం చేశారుగతంలో జరిగినట్టు మళ్లీ జరిగితే మాకు దిక్కెవరు రైతుల కష్టాన్ని ఈ విధంగా దోచుకోవడం సరైనది కాదు అని రైతులంతా తమ కష్టం ద్వారా వచ్చే వరి ధాన్యాన్ని ఇంత సులువుగా మోసం చేసి తీసుకోవడం సరైనది కాదు అని రైతులంతా సీసీకి నిర్వహించే సంఘాలకు హెచ్చరించారు. కొన్ని కొన్ని సందర్భాలలో లారీలు సమయానికి రాకుండా ఉండడంతో వరి ధాన్యం తూకం తర్వాత ఎన్నోసార్లు ఇబ్బందులకు గురి అయ్యాము.లారీల ద్వారా వరి ధాన్యాన్ని మిల్లర్ల దగ్గరికి తీసుకు పోయినప్పుడు ఏదో ఒక వంక చెప్పి కొంత ధాన్యాన్ని తీసివేయడం ద్వారా మిల్లర్ల పద్ధతి సరైనది కాదు అనికొత్తగా ప్రారంభమయ్యే ధాన్యం కొనుగోలు సెంటర్ దగ్గర బొమ్మకల్లు గ్రామంలో సిసిని ఇలా ఎందుకు జరుగుతుందని వివరణ కోరారు. ఇదే పరిస్థితి ఈ ఆసంగి సీజన్లో కూడా ఉంటే మీ అందరమూ రైతులమంతా కలిసి రోడ్డెక్కాల్సి వస్తది అని వరి ధాన్యం ఐకెపి ద్వారా కొనుగోలు చేసే నిర్వహణ సిబ్బందిని రైతులంతా నిలదీస్తూ ఇంకొకసారి ఇలా జరగకూడదని హెచ్చరించిన అనంతరం ఎట్టకేలకు బొమ్మ కల్లులో ఐకెపి ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతుల సమక్షంలో నేడు ప్రారంభించారు. కార్యక్రమంలో ఐకెపి అధికారులు రైతులు మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు..

# వచ్చే విద్యా సంవత్సరంలోపు యూనిఫామ్స్ సిద్ధం చేయాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్..

**మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 04:**

జిల్లా కేంద్రంలోని గురువారం కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాల పిల్లలకు యూనిఫామ్ (డ్రెస్సెస్) స్టిచ్చింగ్‌పై జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లాలోని కేజీబీవీ, టిఎస్ ఎంఎస్, ప్రభుత్వ పాఠశాలలో (లోకల్ బాడీస్) టీడబ్ల్యు పిఎస్, ప్రైవేట్ ఎయిడెడ్ స్కూల్స్, టిఆర్ఐఈఎస్, మోడల్ స్కూల్స్ తదితర (872) విద్యాసంస్థలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్, (డ్రెస్సెస్ (స్టిచ్చింగ్) చేపించేందుకు ప్రణాళికలు వెంటనే సిద్ధం చేయాలని, ప్రస్తుతం డిమాండ్ అంచనా మేరకు (మెజర్మెంట్స్) కొలతలు, తీసుకొని మ్యాచింగ్ ప్రకారం వచ్చే విద్యా సంవత్సరంలోపు అందించేందుకు పక్కా ప్రణాళికతో సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందులో కోసం (1563) మంది డిఆర్డిఏ, స్వయం సహాయక బృందాల సభ్యులు ముందుకు వచ్చారని, వారి ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 47వేల 453మంది విద్యార్థిని, విద్యార్థులకు రెండు జతల చొప్పున (94,906) జతల యూనిఫామ్, డ్రెస్సెస్ (స్టిచ్చింగ్) చేపించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్స్ స్కూల్స్ ఉన్న సంబంధిత గ్రామాలు, పట్టణాలలోని స్వయం సహాయక సంఘాల నుండి ప్రభుత్వ సూచనల మేరకు యూనిఫామ్స్ కుట్టించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ట్రైబల్ వెల్ఫర్, మైనార్టి, సంక్షేమ శాఖల అధికారులు నరసింహస్వామి, బాలరాజు, ఎర్రయ్య, శ్రీనివాస్, అడిషనల్ డిఆర్డిఓ జయశ్రీ, మెప్మా పిడి విజయ, డిఆర్డి ఏ పిడి నళిని, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.



# ప్రమాదవశాత్తు..శాతవాహన ట్రైన్ తగిలి బండి సురేష్ మృతి





(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఏప్రిల్ 04: బోనకల్ గ్రామానికి చెందిన బండి యాకోబు కుమారుడు బండి సురేష్ బుధవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో బోనకల్ మండల కేంద్రంలో గల రైల్వే లైన్ పట్టాలు ఫోన్ మాట్లాడుతూ.. దాటుతుండగా అదే సమయంలో అతివేగంతో వచ్చిన శాతవాహన ఎక్స్ప్రెస్ ప్రమాదవశాత్తు బండి సురేష్ ను తాకటంతో సురేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. శాతవాహన ట్రైన్ డ్రైవర్ స్థానిక రైల్వే మాస్టర్ కు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న రైల్వే సిబ్బంది మృతదేహాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించారు. రైల్వే అధికారులు వెంటనే బండి సురేష్ ను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద వార్త తెలియగానే సురేష్ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.సురేష్ కు స్థానికంగా బోనకల్ మండల కేంద్రంలో అనేకమంది మిత్రులు ఉన్నారు. సురేష్ ఎప్పుడు అందరితో కలిసి మెలిసి తిరుగుతుండేవాడు ఈ పిడుగు లాంటి వార్త అందరిని విషాదంలో ముంచింది.

# గద్దల భాస్కర్ కూతురు వివాహానికి 50 కేజీల బియ్యం సహాయం



పెద్దవంగర(నేటి ఫోకస్ న్యూస్)ఏప్రిల్ 04: మండల పరిధిలోని అవుతాపురం గ్రామానికి చెందిన గద్దల భాస్కర్ రెండవ కూతురు వివాహానికి గాను గురువారం పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తోటకూరి శ్రీనివాస్ 50 కేజీల బియ్యాన్ని అందించి ఆదుకున్నారు. ఈ సందర్భంగా గద్దల భాస్కర్ మాట్లాడుతూ కటిక పేదరికానికి గురై రెక్కడితే గాని డొక్కాడని కుటుంబాలకు బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి అడగకుండానే ఆదుకొన్న గొప్ప మనసున్న నాయకుడు తోటకూరి శ్రీనివాస్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మర బోయిన రవి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గద్దల స్వామి, గ్రామ మహిళా అధ్యక్షురాలు బొమ్మరబోయిన రేణుక, మైనార్టీ సెల్ అధ్యక్షురాలు ఎండి సమీనా, ఎస్సీ సెల్ అధ్యక్షురాలు గద్దల పద్మ, బొమ్మెర బోయిన ప్రభాకర్, ఆలేటి మధు, పగిడిపాల హరీష్, గోపాల్, ఎండి హెూలీ, సాయి ప్రసన్న, వెంకటేష్, సంపత్, సుధాకర్, కోట సురేష్, భాను, అనిల్, కొండా అనిల్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాసోజు సోమాచారి, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



# మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సంతోష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్టీఐ పర్యవేక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు అనంత చారి

వేములపల్లి (ఫోకస్ న్యూస్) ఏప్రిల్ 05: వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామపంచాయతీ శివారులో గల వసంత రైస్ మిల్ యజమాని మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గంట సంతోష్ రెడ్డి శెట్టిపాలెం గ్రామానికి మూడు లక్షల 50 వేల రూపాయల విలువగల సీసీ కెమెరాలను అందజేయడం జరిగిందని అలాగే శెట్టిపాలెం సమీపంలోని మిరియం అనాథ ఆశ్రమం లోని విద్యార్థుల సౌకర్యార్థం కోసం 35వేల రూపాయలతో బోర్ వేయించి అదేవిధంగా శెట్టిపాలెం గ్రామానికి చెందిన రమేష్ అనే వ్యక్తి యాక్సిడెంట్ అయ్యి ప్రాణాపాయ స్థితిలో ఉన్న అతనికి 10000 ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని ఈ సందర్భంగా గురువారం తెలంగాణ రాష్ట్ర ఆర్టిఐ పర్యవేక్షణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు అనంత చారి సంతోష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయన చేసిన సేవలకు వారి చిత్రపటాన్ని బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా అనంత చారి మాట్లాడుతూ, ఆపదలో ఉన్న వారికి సహాయం చేసే మంచి మనసున్న వ్యక్తి సంతోష్ రెడ్డి అని కొనియాడారు. ఆర్థిక సాయం అందజేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## పెళ్లిళ్లు, ఆలయ ప్రతిష్టలో ఎమ్మెల్యే మేఘారెడ్డి బిజీ బిజీ

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: వనపర్తి నియోజకవర్గం లోని వివిధ గ్రామాలలో గురువారం జరిగిన పలు వివాహ వేడుకలకు ఎమ్మెల్యే మేఘా రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వనపర్తి, పెద్దమందడి, ఖిల్లా గణపురం, కొత్తకోట మండలాల్లోని 15 వివాహ వేడుకలకు హాజరై వారి బంధుమిత్రులతో కలిసి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ఆ తర్వాత చిట్యాలలో నూతనంగా నిర్మించిన శివాలయంలో శివలింగ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అలాగే వనపర్తి మండలం పెద్ద తండా కు చెందిన లౌక్య నాయక్ అనే యువకుడు డెన్మార్క్ లో బీఎస్సీ హార్టికల్చర్ పర్యవేక్షకుడిగా ఉద్యోగం సాధించడంతో ఆయనను అభినందించి శాలువాతో సత్కరించారు.



# ముస్లీం ఐక్య సంఘం ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ

మండల ముస్లిం ఐక్యవేదిక





(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఏప్రిల్ 04: మండల కేంద్రము లో కొత్త మజీద్ ప్రాంగణం నందు పవిత్ర రంజాన్ మాసంలో ఈద్ – ఉల్ – ఫితర్ పండుగ సందర్భంగ ముస్లీం ఐక్య సంఘం ఆధ్వర్యం లో 300 పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్, మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా,గౌసుద్దిన్, జానిమియ,గాలిబ్ ,ఖాదర్, చాంద్ పాషా,దస్తగిరి, షాజహాన్,రఫీ, మౌలాలి,బాబు, మధార్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియల కోసం అభ్యర్థన

### అత్యంత దయనీయస్థితిలో అంత్యక్రియలు కూడా చేయలేని పరిస్థితి



(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర ఏప్రిల్ 04: గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నా నాగబాబు అనే యువకుడు మృతి చెందగా.. తల్లిదండ్రులు బంధువులు లేకపోవడంతో ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం వారి సహకారంతో అంత్యక్రియలకు ఏర్పాటు చేస్తున్నారు. దయచేసి దాతలు దాహన సంస్కారాల నిమిత్తం మీకు తోచినంత సహాయం అందించగలరని ప్రార్థన.మీరు చేసే చిన్న సహాయం ఒక కుటుంబానికి ఎంతో ఉపయోగపడుతుంది.ఆర్కే పౌండేషన్ 7702649709

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఏప్రిల్ 04: మండల పరిధిలోని గోవిందపురం ఎల్ గ్రామానికి చెందిన ఏసుపోగు వెంకటేశ్వర్లు,ప్రథమ కుమారుడు ఏసుపోగు రాము, రాణి, ల వివాహ వేడుకకు గురువారం సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య మాజీ వార్డ్ మెంబర్ పొన్నం రాంబాబు సిపిఎం సీనియర్ నాయకులు కళ్యాణపు బుచ్చయ్య శాఖ సెక్రెటరీ కోట కాటయ్య, పుచ్చకాయల వల్లరాజు, తమ్మరపు లక్ష్మణ్ పోలూరు నాగేశ్వరరావు( గాంధీ) పెద్ద మాదిగ ఇరుగు రమేష్, ఆదూరి నాగేష్, తదితరులు పాల్గొన్నారు.



# ముచ్చటగా మూడోసారి ప్రధాని నరేంద్ర మోడీ







## మల్కాజ్ గిరిలో మొదటిసారి బిజెపి జెండా ఎగరవేస్తా: ఈటెల రాజేందర్

**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:** ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి అపూర్వమైన గౌరవం లభిస్తుందని, దానికి కేవలం ప్రధానమంత్రి మోడీ నిర్ణయాల వల్లే సాధ్యమైందని, మల్కాజ్ గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. ప్రచారంలో భాగంగా తిరుమలగిరిలోని వివిధ కలనీలలో ఆయన వివిధ సంఘాలతో బస్తీ నాయకులతో కలిసి అభివృద్ధి ప్రగతి గురించి వివరించారు. ఆర్యవైశ్య సంఘం ఇతర కుల సంఘాలు ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మోడీ చేపడుతున్న సంస్కరణల వల్ల దానికి పేరు ప్రతిష్టలు పెరిగాయని, మేకిన్ ఇండియా ప్రపంచ దేశాలు విధానాల వల్ల ఆర్థికంగా రాజకీయంగా అన్ని విధాల భారతదేశం ఎదిగేందుకు ఎంతో మోడీకి ఇవాళ ప్రపంచ దేశాలు ప్రత్యేకంగా ఆహ్వానించి ఎంతో గౌరవాన్ని అందిస్తున్నాయని తెలిపారు. భారతదేశంలో మోడీకి అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించేందుకు ప్రజలు ముందుకు వస్తున్నారని ప్రెసిడెంట్ల్ లేకున్నా, కార్యకర్తలు లేకున్నా, స్లిప్స్ పంచేవాడు లేకున్నా ప్రతి మనసులో మోడీ ప్రధానమంత్రి కావాలని ఆశిస్తున్నారని ఈసారి అఖండ విజయం సాధించి మూడోసారి విజయం చేకూరుతుందని ధీమా వ్యక్తం చేశారు. మహిళలు యువత వృద్ధులు అందరూ మోడీ పాలనకు ఆకర్షితులై అధిక సంఖ్యలో ఓట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బానుక మల్లికార్జున్, సుస్మిత శంకర్ రావు, పిట్ల నాగేష్, అగర్వాల్ సమాజ్ నాయకుడు దీపక్ అగర్వాల్, అగర్వాల్ సంఘం, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు హాజరయ్యారు .

# పార్లమెంట్ అలంపూర్ ఎన్నికల ఇన్చార్జిగా మొగిలి సత్యారెడ్డి



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల క్యాంపెయిన్ చేసేందుకు అలంపూర్ నియోజకవర్గ ఇన్చార్జిగా మొగిలి సత్యారెడ్డి ఎంపికయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ గురువారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దమందడి మండలం మోజర్ల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మొగిలి సత్యా రెడ్డికి అలంపూర్ నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు అప్పజెప్పారు. గతంలో కూడా జోగులాంబ గద్వాల జిల్లాకు డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఇన్చార్జిగా నియమించారు. ఆయన సేవలను గుర్తించిన టిపిసిసి అధినాయకత్వం పార్లమెంటు ఎన్నికల్లో ఆయన సేవలను మరోసారి వినియోగించుకునేందుకు నియోజకవర్గ బాధ్యతలు అప్పజెప్పింది. ఈ సందర్భంగా పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆర్టీసీ డ్రైవర్ శంషు అనారోగ్యంతో మృతి

### బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆర్థిక సాయం



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** వనపర్తి పట్టణంలోని 8వ,వార్డుకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంషు అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. సందర్భంగా కౌన్సిలర్ విభూది నారాయణ ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా బాధిత కుటుంబానికి ఆసరాగా ఉండేందుకు కొంత ఆర్థిక సాయం అందజేశారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, పిడి కళానందం, పీడీ జయానందం, రవి యాదవ్, కృష్ణ బాబు, చంద్రమౌళి, సూరి, పజిల్ తదితరులు మృతుడి ఇంటికి వెళ్లి ఆయన భార్యకు ఆర్థిక సాయం అందజేశారు.

# అగంతక వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌ను నమ్మకండి





### మున్సిపల్ కమిషనర్ పి. శాంతి కుమార్

**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)ఏప్రిల్ 04:** మున్సిపల్ అధికారుల మని అగంతక వ్యక్తుల నుండి వచ్చే ఫేక్ కాల్స్ ను తొర్రూర్ పట్టణ వ్యాపారస్తులెవరు నమ్మవద్దని మున్సిపల్ కమిషనర్ పి. శాంతి కుమార్ కోరారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. గురువారం ఒక సూపర్ మార్కెట్ యాజమానికి ఒక అగంతగా వ్యక్తి ఫోన్ చేసి మీ ట్రేడ్ లైసెన్స్ 9900 లు ఈ సంవత్సరం కడితే మీకు పర్మినెంట్ లైఫ్ కార్డు వస్తుందని మరల టాక్స్ కట్టాల్సిన అవసరంలేదని అనడమే కాకుండా మరల నేను బిల్ కలెక్టర్ ను కమిషనర్‌ను మాట్లాడుతున్నానని పదేపదే వాగ్వివాదం చేస్తున్న ఫేక్ కాల్ విషయాన్ని సూపర్ మార్కెట్ యజమాని మాకు తెలియజేయగా మేము అప్రమత్తమై వెంటనే సూపర్ మార్కెట్ కు వెళ్లి వారితో మాట్లాడి సమాచారం అందించినందుకు వారికి అభినందనలు తెలిపామని తెలిపారు. మరల ఇలాంటి ఫేక్ కాల్స్ వచ్చినచో వ్యాపారస్తులు అప్రమత్తమై చాకచక్యంగా వ్యవహరించి మాకు తెలియజేయాలని వ్యాపారస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టా స్వామి, వార్డ్ ఆఫీసర్లు బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు